GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 12 -7-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# ప్రజలకు స్వేచ్ఛ రాజ్యాంగాన్ని ఇచ్చిన ఘనత
# కాంగ్రెస్ పార్టీది

- పేదలకు ఉచిత విద్యా,వైద్యం అందించడం కోసం కృషి చేస్తాం
- కాంగ్రెస్ పార్టీ త్యాగం వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డది
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ




**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి**

దేశవ్యాప్తంగా ప్రజలకు స్వేచ్ఛ రాజ్యాంగాన్ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. శుక్రవారం కల్వకుర్తి నియోజకవర్గంలోని మాడుగుల మండలంలో రెండు వరసల రోడ్ల నిర్మాణంతో పాటు 30పడకల ఆసుపత్రి నిర్మాణానికి, వెల్దండ-శిరసనగండ్ల రెండు వరసల రోడ్డు నిర్మాణానికి కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని కోట్ర గేట్- తలకొండపల్లి రెండు వరసల రోడ్డు నిర్మాణానికి అలాగే కల్వకుర్తి పట్టణంలోని డబల్ బెడ్ రూమ్ ఇళ్ల సమీపంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథులుగా

మిగతా 2లో

## అన్నదమ్ముల నేరచరిత్ర ఒంటరి మహిళలే టార్గెట్‌గా దోపిడీలు

- రూ.19లక్షల విలువైన బంగారం స్వాధీనం
- కేసును ఛేదించిన పోలీసులను అభినందించిన ఎస్పీ శరత్ చంద్ర
- యువత సన్మార్గంలో నడవాలన్న ఎస్పీ శరత్‌చంద్ర

8లో




## కాటేస్తున్న కాలుష్య జలాలు

- కలుషిత నీటిని సేవించడంతో చిన్నారులకు రోగాలు... అనారోగ్యంతో ఢీలా పడుతున్న పెద్దలు.
- మంచినీటి పైపులో మురుగు నీరు సరఫరాలు.
- పది రోజులుగా కలుషిత జలాలు సరఫరా అవుతున్న గుర్తించని వాటర్ బోర్డు.

రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్ ప్రజలను కాలుష్య జలాలు కాటేస్తున్నాయి. మంచినీరు మురుగునీటితో కలసి సరఫరా అవుతున్నాయి. వాటర్ బోర్డు సిబ్బంది నల్లాలు వదిలిన 10 నిముషాల వరకు తీవ్ర దుర్వాసనలు, రంగుతో కూడిన కలుషిత నీళ్లు వస్తున్నాయని పలువురు మహిళలు ఆవేధన వ్యక్తం చేశారు. డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్, మార్కండేయ నగర్ పరిస్థితి దారుణంగా ఉందని స్థానికులు తెలిపారు.

8లో



# ప్రజలకు స్వేచ్ఛ రాజ్యాంగాన్ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది



(మొదటి పేజీ తరువాయి)

హాజరై స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి భూమి పూజలు చేసి శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అధ్యక్షత జరిగిన సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అనునిత్యం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్నారని అభినందించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దార్శనికత కలిగిన గొప్ప నాయకుడని పేర్కొన్నారు. పేదవారికి భూ పంపిణీ ఇందిరమ్మ ఇల్లు రైతులకు 500 బోనస్, మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యంతో పాటు ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. నాటి దేశ ప్రధాని ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ సోనియా గాంధీ రాహుల్ గాంధీ, వైయస్సార్ గొప్ప గొప్ప నాయకులు త్యాగాలను చేసి కాంగ్రెస్ పార్టీని నిలబెట్టారని గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల పాటు చేపట్టిన ఉద్యమానికి మద్దతిస్తూ ఏబిసిడి వర్గీకరణ చేసామని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పేద ప్రజలకు ఉచిత విద్య వైద్యం అందించడం కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు ప్రశ్నించే తత్వం అలవర్చుకోని జవాబు దారితనంగా ఉండాలని ఉండాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.



## ఎన్నికలు ఎప్పుడొచ్చినా విజయం కాంగ్రెస్ పార్టీదే

**రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

తెలంగాణ రాష్ట్రంలో ఏ ఎన్నికలైన ఎప్పుడొచ్చినా కాంగ్రెస్ పార్టీదే విజయమని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి దాదాపు 200 కోట్ల నిధులు మంజూరు చేసామని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసం పని చేస్తుందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ జోడో యాత్ర పేరుతో దేశ ప్రజలను ఒక తాటిపై తీసుకువచ్చారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. గ్రామీణ విద్యను బలోపేతం చేసేందుకు ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు తీసుకువచ్చి కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి సాగునీరు అందిస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.



## ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు

**రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**



కల్వకుర్తి నియోజకవర్గంలోని పలు మండలాలకు రోడ్ల బలోపేతం చేసేందుకు విస్తరణ చేసేందుకు 200 కోట్లకు పైగా నిధులను మంజూరు చేయించామని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో సుమారు 189 కోట్ల రూపాయల నిధులతో చేపట్టే రోడ్లకు భూమి పూజ శంకుస్థాపన చేయడం జరిగిందని కల్వకుర్తి ఎమ్మెల్యే కలిసినప్పుడు మా నియోజకవర్గం రోడ్లకు నిధులు కేటాయించాలని కోరుతూ ఉంటారని ప్రతి నిత్యం ప్రజల కోసం పరితపించే నాయకుడు కసిరెడ్డి నారాయణరెడ్డి అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వంలో ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. కల్వకుర్తి ప్రాంత అభివృద్ధికి తన వంతు సహకరిస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల రాజేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మాజీ సభ్యుడు ఠాకూర్ బాలాజీసింగ్, మాజీ జెడ్పీటీసీ అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్లు బృంగి ఆనంద్ కుమార్, భూపతిరెడ్డి, కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మనీలా సంజీవ్ యాదవ్, జిల్లా ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు జిల్లెల్ల రాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ రెడ్డి, యాట నరసింహ, పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, నాయకులు రేష్మబేగం, శ్రీనివాస్ రెడ్డి, రెహానాబేగం, పుస్తకాల రాహుల్, జమ్ముల శ్రీకాంత్ నానియాదవ్, ఆరీఫ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ సర్పంచ్లు, మాజీ కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐటీ కారిడార్‌లో అర్ధరాత్రి బైకులపై వచ్చి కత్తితో దాడి

**తీవ్రంగా గాయపడిన సోమాలియా విద్యార్థి**

శేరిలింగంపల్లి, జులై 11: ఐటీ కారిడార్లో రానురాను శాంతిభద్రతలు అదుపు తప్పుతున్నాయి. చిన్న వాగ్వాదంలో భాగంగా నలుగురు యువకులు బైకుపై వచ్చి అర్ధరాత్రి మరో యువకుడిని కత్తులతో పొడిచి పారిపోయారు. ఈ ఘటనలో సోమాలియా దేశానికి చెందిన విద్యార్థి ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. రాయదుర్గం పోలీసులు తెలిపిన వివరాల మేరకు సోమాలియాకు చెందిన అహ్మద్(25) హిమాయత్ నగర్ లోని ఓ కాలేజీలో బీసీఏ చదువుతున్నాడు. మాసబ్ ట్యాంక్ వద్ద నివాసం ఉండే సోమాలియాకు చెందిన తన స్నేహితుడు యూనిస్ అబ్ది కరీం హసన్ తో కలిసి ద్విచక్ర వాహనంపై ఐటీ కారిడార్ కు వచ్చారు. ఈ నెల 8న రాత్రి 2 గంటల ప్రాంతంలో నాలెడ్జ్ సిటీలోని ఇషా హోటల్ వద్ద యూ టర్న్ తీసుకుంటుండగా వెనక నుంచి రెండు బైకులపై నలుగురు యువకులు వచ్చారు. యూటర్న్ తీసుకునే విషయంలో గొడవ జరగడంతో వెనక వచ్చిన నలుగురు యువకులు సోమాలియాకు చెందిన వారిపై చేయి చేసుకున్నారు. అంతటితో ఆగకుండా ఓ యువకుడు సోమాలియా విద్యార్థి అహ్మద్ కడుపులో కత్తితో పొడిచి పారిపోయారు. అతడికి తీవ్ర గాయం కావడంతో బాధితుడికి మాదాపూర్ లోని మెడికోవర్లో శస్త్ర చికిత్స చేశారు. ఎలాంటి ప్రాణహాని లేదని పోలీసులు తెలిపారు. బైకులపై వచ్చి దాడికి పాల్పడిన యువకుల కోసం పోలీసులు బృందాలు గాలిస్తున్నాయి. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

# భవనం పైనుంచి పడి బాలుడి మృతి

దుండిగల్, జూలై 11: అనుమానాస్పద స్థితిలో ఓ బాలుడు ఐదంతస్తుల భవనం టెర్రస్ పైనుంచి కిందపడి దుర్మరణం చెందాడు. ఈ సంఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, ప్రగతినగర్ లోని, గోదావరి కట్ట సమీపంలోన్న ఐకాన్ ప్రైమ్ రోజ్ అపార్ట్మెంట్, 5వ అంతస్తు లోని ఓ ఫ్లాట్ లో వెంకట సుబ్బారెడ్డి, హరిత దంపతులు గత 6 సంవత్సరాలుగా నివాసముంటున్నారు. దంపతులు ఇద్దరూ ప్రైవేటు ఉద్యోగాలు చేస్తుండగా వీరి ఏకైక కొడుకు సాయి విశాంత్ రెడ్డి (17) ఇంటర్ పూర్తి, ఇటీవల ఎంసెట్ రాసి మంచి ర్యాంక్ ను సొంతం చేసుకున్నాడు. ఇంజనీరింగ్లో సీటు కోసం ఎదురుచూస్తున్నాడు. జిమ్ చేసి రాత్రి భోజనం తర్వాత వాకింగ్ చేయడం అలవాటు ఉన్న విశాంత్ రెడ్డి గురువారం రాత్రి 10 గంటల ప్రాంతంలో భోజనం ముగించుకుని వాకింగ్ చేస్తానంటూ టెర్రస్ పైకి వెళ్ళాడు. కొద్దిసేపటి అనంతరం విశాంత్ రెడ్డి టెర్రస్ పైనుంచి అనుమానాస్పద స్థితిలో కింద పడడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే క్షతగాత్రుడుని చికిత్స కోసం కూకట్ పల్లిలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తీసుకెళ్లగా అప్పటికే బాలుడు మృతి చెందినట్లు అక్కడి వైద్యులు ధ్రువీకరించారు. దీంతో తల్లిదండ్రులు శోకసముద్రంలో మునిగిపోయారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే విశాంత్ రెడ్డి మృతి పై తమకు ఎటువంటి అనుమానాలు లేవని తల్లిదండ్రులు పేర్కొంటున్నప్పటికీ, పోలీసులు మాత్రం అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# బండి సంజయ్..'బర్త్ డే వేడుకలు'

- విద్యార్థులకు భగవత్గీగ పుస్తకాల పంపిణీ
- సంజయ్ భాయ్ ఆయురారోగ్యలతో ఉండాలి: మనోజ్



**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** మహాదేవపూర్ మండల కేంద్రంలో బీజేపీ మహాదేవపూర్ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్ గారి ఆధ్వర్యంలో గౌరవనీయులు కేంద్ర హెూం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా మహాదేవపూర్ బస్టాండ్ లో వివేకానంద విగ్రహం వద్ద కేక్ కటింగ్ చేసి, బాణాసంచా కాల్చి, స్వీట్స్ పంపిణి చేశారు, అనంతరం మహాదేవపూర్ మండల %వీ=ా% ఎరాబటి రామారావు మరియు హాస్పిటల్ సూపరెండెంట్ డా, విద్యావతి గారు అతిధి గా పాల్గొని,ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లు పంపిణి చేసి ఆసుపత్రి ప్రాంగణం లో చెట్లు నాటడం జరిగింది అలాగే బీజేపీ సీనియర్ నాయకులు కన్నీబోయిన అయిలన్న గారి సహకారంతో ప్రధానోపాధ్యాయురాలు సరిత మేడం,ఉపాధ్యాయుడు మడుక మధు సార్ గారి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలోని 10వ 9వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు భగవద్గిత పుస్తకాలు పంపిణి చేయడం జరిగింది, బీజేపీ మహాదేవపూర్ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్ గారు మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్ గారు ఒక సామాన్య కార్యకర్త నుండి జాతీయ స్థాయి నాయకునిగా మరియు కేంద్ర మంత్రిగా ఎదగడం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు, అనేక రకాల ప్రజా ఉద్యమాలు చేసి కింది స్థాయి నుండి వచ్చిన నాయకుడు అని అన్నారు, అలాగే కార్పొరేటర్ స్థాయి నుండి కేంద్ర మంత్రివర్యులుగా ఎదిగిన అయన జీవితం, నేటి కార్యకర్తలకు, యువకులకు ఆదర్శమన్నారు, కష్టపడి పనిచేసే నిజాయితీ కలిగిన కార్యకర్తలకు కేవలం భారతీయ జనతా పార్టీలోనే గుర్తింపు ఉంటుందన్నారు, రాబోవు రోజుల్లో బండి సంజయ్ గారు ఆ అమ్మవారి ఆసిస్సులతో మరింత ఉన్నతమైన స్థానంలో ఉండాలని ఆశభావం వ్యక్తం చేసారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్ మండల ప్రధాన కార్యదర్శులు బొల్లం కిషన్, సూరం మహేష్, సీనియర్ నాయకులు కన్నీబోయిన అయిలన్న, సాగర్ల రవి, లింగంపల్లి వంశీ, బాలిరెడ్డి, శ్రీనివాస్,శ్యామ్,రాంరెడ్డి, వెంకటేష్, శ్రవణ్,సాయి, సంపత్, రాకేష్, మనోజ్, రాజు మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# బీసీ వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ తోనే సాధ్యం..

- చరిత్రలో నిలిచిపోయే నిర్ణయం.!
- తెలంగాణ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం
- స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు.
- బీసీ రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం.
- పంచాయతీరాజ్ చట్టం-%-%2018కి సవరణలు చేయాలని,త్వరలోనే ఆర్డినెన్స్ జారీ చేయాలని నిర్ణయం.
- రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం.
- దేవరకొండఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.....



**దేవరకొండ టౌన్ జులై 11 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ లో ఆమోదం పొందిన సందర్భంగా శుక్రవారం రోజు దేవరకొండ పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలసి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క ,ఎంపీ రఘువీర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాల వేసి నివాళి అర్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.... కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ఇప్పటికే చట్టం చేసింది అని తెలిపారు. ఫిబ్రవరి 4.2024 నుండి కుల గణన సర్వే చేస్తామని నిర్ణయం నుండి నివేదిక వరకు 2025 ఫిబ్రవరి 4న కుల గణన ఆమోదం చేసుకొని రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసుకున్నాం అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని అన్నారు. పలు పార్టీలు రాజకీయాలకు పరిమితం అవుతూ పార్టీలు మాటలకే పరిమితం కాకుండా బీసీల 42 శాతం రిజర్వేషన్లకు మద్దతు ఇవ్వాలి అని అన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర సందర్భంగా సామాజిక న్యాయం చేయాలని జిత్నే అబాధి ఉత్నే ఇసేదారీ అని కుల గణన సర్వే చేసుకున్నాం అని పేర్కొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి రోల్ మోడల్ గా ఎంపెరికల్ డేటా సేకరించింది అని అన్నారు. కేబినెట్ చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డీ గారికి కేబినెట్ కు బీసీల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



స్థానిక సంస్థల 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ కో ఆప్షన్ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# ముల్కనూరు సొసైటీని సందర్శించిన ఎర్రవరం సొసైటీ పాలకవర్గం

**కోదాడ జులై 11 ( క్రైమ్ మిర్రర్ ) :** కోదాడ: ఎడ్యుకేషన్ టూర్ లో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని ఎర్రవరం ప్రాథమిక సహకారం సంఘం పాలకవర్గ సభ్యులు ముల్కనూరు సొసైటీని సందర్శించారు ఈ సందర్భంగా ఎర్రవరం సొసైటీ అధ్యక్షులు నలజాల శ్రీనివాస్ రావు మాట్లాడుతూ రైతులకు మెరుగైన సేవలను అందిస్తూ తెలంగాణ రాష్ట్రంలోని నెంబర్ వన్ స్థానంలో ఉందని తెలిపారు ముల్కనూరు సొసైటీలో రైతులకు కావలసిన వరి విత్తనాలను సంఘ పరిధిలోని రైతుల నుండి సేకరించి మేలైన వరి వంగడాలను ముల్కనూరు సొసైటీ వారి యొక్క సొంత వ్యవసాయ శాస్త్రవేత్తలను నియమించి వారి ద్వారా స్వతహాగా సూచనలను సలహాలను ఇస్తూ రైతుల నుండి వారి విత్తనాలను సేకరించడం జరుగుతుందని రైతులు పండించిన ధాన్యాన్ని కూడా ముల్కనూరు సొసైటీ కొనుగోలు చేస్తుంది ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నారని గుర్తు చేశారు మన యర్రవరం సొసైటీని అభివృద్ధి చేయాలనే కృత నిశ్చయలతో పాలకవర్గం పనిచేయాలని తెలిపారు

# ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన మర్రి చెట్టు తండా మాజీ సర్పంచ్ శ్రీను నాయక్



**దేవరకొండ టౌన్ జులై 11 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** మర్రిచెట్టుతండా గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఓ వాటర్ ప్లాంట్లను ప్రారంభించిన మర్రిచెట్టు తండా మాజీ సర్పంచ్ నేనావత్ శ్రీను నాయక్ ప్లాంట్లను ప్రారంభించి మాట్లాడుతూ..... గ్రామంలో ఫిల్టర్ వాటర్ తాగుటకు దేవరకొండ దూర ప్రాంతం నుంచి ఆటోలో తీసుకొచ్చి గ్రామంలో సప్లై చేయడానికి చాలా ఇబ్బందికరంగా ఉంటుంది కావున మన మర్రిచెట్టు గ్రామంలోనే సీతారాం అనే యువకుడు వినూత్నంగా ఆలోచన చేసి గ్రామంలోనే వాటర్ ప్లాంట్ ను పెట్టడం చాలా అభినందనీయం అని తద్వారా గ్రామంలో అందరికీ మంచినీటి సమస్య తీరుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కీర్తి, ఫీల్డ్ అసిస్టెంట్ సక్య నాయక్, గ్రామస్తులు హన్మంతు జాను నాయక్, రాజు, జగన్, వాటర్ ప్లాంట్ నిర్వాహకులు సీతారాం,తిరుపతి తదితరులు పాల్గొన్నారు



## బండి సంజయ్ కు జన్మదిన శుభాకాంక్షలు..

**డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నరసింహారెడ్డి**

**క్రైమ్ మిర్రర్, ఎల్బీనగర్ :** యువతకు స్ఫూర్తినిచ్చే నాయకుడిగా, అనునిత్యం జనం గుండెల్లో నిలిచిన జనహృదయనేతగా కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, పార్లమెంట్ సభ్యులు, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, బండి సంజయ్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సురాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో బీజేపీ పునాదులు బలపరచడంలో బండి సంజయ్ కుమార్ పాత్ర అమోఘం. రాష్ట్రానికి, దేశానికి మరింత సేవచేసే దిశగా ఆయన ఆరోగ్యం, ఆయుష్షు, వటవృక్షం లా ఉండాలని కోరుకుంటున్నాం అని తెలిపారు. బండి సంజయ్ లాంటి నిరంతర ప్రజాసేవకుడి నాయకత్వం మాకు ఆదర్శం అని కొప్పుల నరసింహారెడ్డి పేర్కొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ లకు 42% రిజర్వేషన్ ల పేరు తో మరో మోసం.

**బి. ఆర్. ఎస్.వి మండల అధ్యక్షుడు అవారి చందు....!**

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండల కేంద్రం లో బి. ఆర్.ఎస్. వి మండల అధ్యక్షుడు అవారి చందు ఆధ్వర్యం లో ప్రెస్మీట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అవారీ చందు మాట్లాడుతూ బీసీ లకు 42% రిజర్వేషన్ పేరుతో మరో మోసానికి ప్రభుత్వం తెరలేపారని విమర్శించడం జరిగింది. గతం లో సొంతంగా ఆర్డినెన్సు తీసుకొచ్చిన ఒక్క రాష్ట్రం లో కూడా రిజర్వేషన్ లు అమలు కాలేదు అని అన్నారు. చట్టబద్ధత లేని ఆర్డినెన్సు కోర్టు లో నిలబడదు అని తెలిసి ముందుకు సాగి ఇస్తున్నాం అని ప్రచారం చేసుకొని ఎవరో కోర్టు కి పోతే ప్రతిపక్షాల మీద నెట్టాలి అనే దుర్బుద్ధి తో ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుంది అని అన్నారు. స్థానిక ఎన్నికల నుండి తప్పించుకునేందుకే ఈ తరహా మోసాలు చేస్తున్నారు అని అన్నారు. చివరికి ప్రభుత్వమే ఎవరితో ఒక్కరితో కోర్టు లో కేసు వేసి ఎన్నికల నుండి తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని జోస్యం చెప్పారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో 42% రిజర్వేషన్ లు ఇవ్వకుంటే బీసీలు స్థానిక ఎన్నికల్లో మీకు రాజకీయ సమాధి కడుతారు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు బోల్లం రమేష్, %దీ=ూు% రాష్ట్ర కార్యదర్శి పాదం తిరుపతి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బలభక్తుల కిషన్, యూత్ అధ్యక్షుడు చెవుల రవీందర్, ఉపాధ్యక్షులు కూన రాజేందర్, మాటేటి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ జనాభా దినోత్సవం

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా :** ఖమ్మం మేర యువ భారత్ అధ్వర్యంలో కేసీఆర్ నగర్ యూత్ క్లబ్ వారు, ఖమ్మం ప్రభుత్వ బీసీ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల నందు. ప్రపంచ జనాభా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పువ్వాడ నగర్ జాగృతి యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సయ్యద్ షారుక్ ఇమ్రాన్, ఆధర్ల ఉపేందర్ మాట్లాడుతూ జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవం జరుపుకుంటారు. ప్రపంచవ్యాప్తంగా జనాభాకు సంబంధించిన అంశాలపై అవగాహన పెంచడానికి ఈ ప్రత్యేక రోజు ఉపయోగపడుతుంది. ప్రపంచవ్యాప్తంగా జనాభాకు సంబంధించిన అంశాలపై అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవంను జరుపుకుంటారు. 1987 జూలై 11న ప్రపంచ జనాభా ఐదు బిలియన్లకు చేరుకున్న సందర్భం నుంచి స్ఫూర్తి పొంది, 1989లో ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవాన్ని ఏర్పాటు చేసింది. 2025 నాటికి ప్రపంచ జనాభా 8.23 బిలియన్లను దాటుతుందని అంచనా.

### ప్రపంచ జనాభా దినోత్సవం: చరిత్ర

ప్రపంచ జనాభా 1987 జూలై 11న 5 బిలియన్లకు చేరుకున్న రోజును 'ఫైవ్ బిలియన్ డే'గా గుర్తించారు. ఈ సంఘటన నుంచి స్ఫూర్తి పొంది, ప్రపంచ బ్యాంక్‌లో సీనియర్ డెమోగ్రాఫర్ అయిన డాక్టర్ కె.సి. జకారియా ఈ సందర్భాన్ని ప్రపంచ జనాభా



దినోత్సవంగా గుర్తించాలని ప్రతిపాదించారు. ఆయన ప్రతిపాదనను అనుసరించి, 1989లో ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (యు.న్.డి.పి) గవర్నింగ్ కౌన్సిల్ ఈ దినోత్సవాన్ని స్థాపించింది. ఆ తర్వాత, 1990 డిసెంబర్‌లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తీర్మానం 45/216 ద్వారా ప్రపంచ జనాభా దినోత్సవాన్ని కొనసాగించాలని నిర్ణయించింది అని, విద్యార్థులకు వివరించడం జరిగింది. అనంతరం క్విజ్ పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన విద్యార్థులకు మొదటి మరియు ద్వితీయ బహుమతులు ఇచ్చి, విద్యార్థులతో ర్యాలీ తీయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, ఇంచార్జ్ శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

## హస్తినాపురం పార్కు అభివృద్ధి కోసం జోనల్ కమిషనర్ దృష్టికి సమస్య

**క్రైమ్ మిర్రర్, ఎల్.బి. నగర్ :** హస్తినాపురం నార్త్ ఎక్స్టెన్షన్ కాలనీలో సుమారు 8,500 గజాల పార్కు స్థలం కోర్టు వివాదంలో ఉండటంతో, ఆసమస్యను తక్షణమే పరిష్కరించి పార్కును అభివృద్ధి చేయాలని క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, ఎల్బీనగర్ ఇంచార్జ్ మధు యాష్కి గౌడ్ ఆదేశానుసారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ ను కలుసి వినతి పెట్టినట్టు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్, హస్తినాపురం కార్పొరేటర్ సుజాత నాయక్ తెలిపారు. శుక్రవారం జోనల్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన ఈసమావేశంలో, కోర్టు పరిధిలో ఉన్న సమస్యను జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాదులతో చర్చించి త్వరితగతిన పరిష్కరించి, పార్కు అభివృద్ధి చేయాలని కోరారు. అలాగే రాబోయే బోనాలు, వినాయక చవితి పండుగలను కాలనీల్లో భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు దేవాలయాలకు నిధులు మంజూరు చేయాలని, రోడ్లు సహా ఇతర సమస్యలను కూడా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరినట్టు తెలిపారు. జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి,



సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్టు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, కాప్రా కార్పొరేటర్, వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి యువకుడి మృతి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:**



చిట్యాల మండలం నేరేడ గ్రామానికి చెందిన రూపాని అఖిల్ వయస్సు(24), తండ్రి కృష్ణ, వివరాల్లోకి వెళితే అఖిల్ గత సంవత్సరం నుండి ఎలాంటి పని చేయకుండా ఇంటి వద్దనే ఖాళీగా ఉంటున్నాడు అతని చదువుకు తగ్గ ఉద్యోగం దొరకపోవడంతో ఆర్థిక గా ఇబ్బంది పడుతూ జీవితంపై విరక్తి చెంది చావాలనే ఉద్దేశంతో ఉదయం 4 10 గంటలకు చిట్యాల రైల్వే స్టేషన్ యార్డ్ లో రైలు పట్టాలపై వచ్చిన తిరుపతి నుండి లింగంపల్లి వైపు వెళ్తున్న నారాయణద్రి ఎక్స్ప్రెస్ రన్నింగ్ ట్రైన్ కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి రామకృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నారు

## బీసీల ఆత్మగౌరవం నిలబెట్టిన కాంగ్రెస్: మందుగల బాలకృష్ణ

**సంస్థాన్ నారాయణపురం, జూలై 11(క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కులగలను చేస్తామని మాట ఇచ్చి బీసీల ఆత్మ గౌరవం నిలబెట్టుకున్న పార్టీ అని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదింపజేసి కేంద్రానికి పంపిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కి అలాగే మునుగోడు ఎమ్మెల్యే కొమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి దక్కిందని కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కరంటోత్ శ్రీనివాస్ నాయక్, నయిమ్ షరీఫ్, రాచకొండ రమేష్ బాబు, జక్కిడి చంద్రారెడ్డి, ఉప్పల కృష్ణ, రేవనపల్లి గోపాల్, చిలువేలు అంజయ్య, పెద్దగోని విష్ణు, వడ్డేపల్లి ముత్యాలు, వడ్డేపల్లి రాజయ్య, చిలువేరు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు





## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి- రాందాస్ శ్రీనివాస్.

మర్రిగూడ(క్రైమ్ మిర్రర్): కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించబోయే, ఉచిత కంటి వైద్య శిబిరాని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు, రాందాస్ శ్రీనివాస్ కోరారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో, ప్రజలకు సేవ చేసే విధంగా, మర్రిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. మర్రిగూడ మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి వైద్య శిబిరం ఏర్పాట్ల పనులను ఆయన పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మేతరి యాదయ్య, నాయకులు రాపోలు యాదగిరి, మాజీ సర్పంచ్ కంచుకట్ల సంపత్, చిట్యాల రంగారెడ్డి, మాల్ మార్కెట్ డైరెక్టర్ గంట మల్లేష్, మాజీ ఎంపీటీసీ అందుగుల ముత్యాలు, మాతంగి నవీన్, నందికొండ లింగారెడ్డి, చాపల రవి, కురంపల్లి నరసింహ, గ్యార వెంకటేష్, అందుగుల అంజయ్య, కొట్టాల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## అటకెక్కిన రాయితీ సిలిండర్

- జనవరి నుండి జమకాని రాయితీ



క్రైమ్ మిర్రర్ పెగడపల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీలలో భాగంగా మహాలక్ష్మి పథకం కిందికి వచ్చే సబ్సిడీ పై 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామన్న ప్రభుత్వ పథకం మసకబారుతోంది. గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకున్న వినియోగదా రులకు మూడు నాలుగు రోజుల్లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 47. 38 రూపాయలసబ్సిడీ మాత్రమే ఖాతాలో జమవుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ 326.62 రూపాయలు జనవరి నుండి ఇప్పటివరకు ఖాతాలో జమవడం లేదని వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సంప్రదించినప్పుడు మీకు సంబంధించినటువంటి డేటాలో ఎటువంటి తప్పులు లేవని, కేవైసీ సంబంధిత అంశాలన్నీ సరిగానే ఉన్నాయని మండల పరిషత్ అధికారులు సమాధానం చెప్తూ వినియోగదా రులందరూ తమ తమ ఏజెన్సీల వద్దకు వెళ్లి తమకు సబ్సిడీ రాకపోవడానికి గల కారణాలు తెలుసుకోమంటున్నారు. ఇదే విషయమై సంబంధిత గ్యాస్ ఏజెన్సీలను సమాచారం కోరగా జనవరి నుండి వినియోగదారులు ఎవరికి కూడా రాష్ట్ర ప్రభుత్వ సబ్సిడీ అందడం లేదని గ్యాస్ ఏజెన్సీలు చెబుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో వంట గ్యాస్ భారం తగ్గుతుందని ఆశపడ్డ పేదోడికి మళ్ళీ తలకు మించిన భారం అవుతుంది. గడిచిన నెలల సబ్సిడీ వస్తుందో, రాదో తెలియని అయోమయంలో వినియోగదారులు కొట్టుమిట్టాడుతున్నారు. జనవరి నుండి సబ్సిడీ అందకున్నా కాంగ్రెస్ ప్రభుత్వం సబ్సిడీపై 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని సభ వేదికలపై చెప్పడం శోచనీయం.

# జర్పుల రాధాకృష్ణ కు నివాళులు అర్పించిన పలువురు నేతలు

- 5వ వర్ధంతి సందర్భంగా 137 మృతుల కుటుంబాలకు రూ.5వేలు చొప్పున అందజేత
- మైనార్టీ విద్యార్థి చదువు కోసం రూ. 2,75,000 ఆర్థిక సాయం
- ఆలయ నిర్మాణాలకు రూ.76,000 విరాళం






క్రైమ్ మిర్రర్, కడ్తాల్(కల్వకుర్తి) : కడ్తాల్ మండల కేంద్రంలో మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ కుమారుడు జర్పుల రాధాకృష్ణ ఐదవ వర్ధంతి వేడుకలు శుక్రవారం కడ్తాల్ పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. రాధాకృష్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. ట్రస్ట్ వ్యవస్థాపకుడు జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూ.. తన కుమారుడిని సేవల రూపంలో ప్రజల గుండెల్లో చూసుకుంటున్నానని తెలిపారు. ప్రత్యేకంగా బడుగు బలహీన వర్గాల కోసం ట్రస్ట్ నిబద్ధతతో పనిచేస్తోందని తెలిపారు. ప్రజల మొహాల్లో ఆనందాన్ని చూస్తే తన కొడుకు బతికే ఉన్నాడని అనిపిస్తుందని తెలిపారు. తన కుమారుని పేరు మీద అనేకమంది బడుగు బలహీన వర్గాలకు సహాయం చేస్తుంటే ఇది తనకు గర్వకారణం అని పేర్కొన్నారు. తన కుమారుడి ఐదో వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఇటీవల మరణించిన 137 మృతుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ. 5వేలు చొప్పున 6 లక్షల 85000 ఆర్థిక సాయం అందించారు. ట్రస్ట్ పేద మైనారిటీ విద్యార్థుల విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన పాషా హసీనా దంపతుల కుమారుడి చదువుల కోసం రూ. 2,75,000 ఖర్చుతో పదో తరగతి వరకు విద్యను ట్రస్టు ద్వారా అందిస్తున్నామన్నారు. ఇటీవల ఆలయ అభివృద్ధికి దృష్టి సారించిన ట్రస్ట్, గానుగమర్ల తండ గ్రామపంచాయతీ పరిధిలోని కానుగుబాయి తండాలో తుల్జా భవాని ఆలయ నిర్మాణానికి రూ. 51వేలు విరాళంగా అందించగా ముద్విన్, రావుంతల గ్రామాల్లో పెద్దమ్మ, తుల్జా భవాని ఆలయానికి చెరో రూ. 25 వేల చొప్పున విరాళాన్ని అందజేశారు. ప్రజల సంక్షేమం కోసం పని చేస్తున్న ఈ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయమని మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, అంజయ్య యాదవ్ లు కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, అంజయ్య యాదవ్, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈటా గణేష్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, గోవర్ధన్ మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, విజయ్ కుమార్, జెడ్పిటిసి విజిత రెడ్డి, అనురాధ పత్య, సర్పంచులు యాదయ్య, నరసింహ, రవీందర్ రెడ్డి, పూజ దేవా, సులోచన సాయిలు, మాజీ ఎంపిటిసిలు ప్రియా రమేష్, రంగయ్య, యాదయ్య, లాలయ్య, గోపాల్ నాయక్, డైరెక్టర్ సేవియా నాయక్, మాజీ డైరెక్టర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలు అమలు చెయ్యండి.




మర్రిగూడ(క్రైమ్ మిర్రర్): వికలాంగుల పోరాట సమితి మునుగోడు నియోజకవర్గం, మర్రిగూడ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కార్యాలయంలో, విహెచ్పిఎస్ ముఖ్య కార్యకర్తలు సమావేశం శుక్రవారం, మండల అధ్యక్షులు మేతరి రాములు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశానికి విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు కొత్త వెంకన్న యాదవ్ హాజరై మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వికలాంగులకు ఇచ్చిన హామీల ప్రకారం, వికలాంగుల పెన్షన్ 6వేల రూపాయలు, 2016 వికలాంగుల చట్టం వికలాంగుల సంక్షేమశాఖ స్వతంత్రశాఖ ఏర్పాటు చేస్తామని, వికలాంగులకు స్థానిక సంస్థ ఎన్నికలలో రిజర్వేషన్ కల్పిస్తామని, వికలాంగులకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటు చేసి 18 నెలలు అవుతున్నప్పటికీ, వికలాంగుల పెన్షన్ చేయూత పెన్షన్ పెంచే విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని వెంటనే అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. విహెచ్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో, వికలాంగుల సంక్షేమశాఖ మంత్రి లక్ష్మణ్ ని కలిసి, వికలాంగుల సమస్యల వినతిపత్రం ఇచ్చినప్పటికి, ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, ఈ నెల 14న నల్లగొండ జిల్లా కేంద్రంలో, వికలాంగుల చేయూత పెన్షన్ దారుల జిల్లా సదస్సు నిర్వహించారు. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ విచ్చేస్తున్న సందర్భంగా, జిల్లాలో ప్రతిగ్రామం నుండి వికలాంగులు, వృద్ధులు, గీత కార్మికులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, బీడీ కార్మికులు, హెచ్ఐవి బాధితులు అధిక సంఖ్యలో పాల్గొని, జిల్లా సదస్సు విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ మేడి శంకర్ మాదిగ మాట్లాడుతూ, వికలాంగులకు ఇందిరమ్మ ఇండ్లలో ఐదుశాతం రిజర్వేషన్ కల్పించాలని, జీవో ఉన్న జిల్లాలో కూడా ఒక్క వికలాంగులను కూడా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వలేదని, ఇప్పటికైనా జిల్లా అధికారులు అర్హులైన వికలాంగులకు ఇండ్లు ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ నల్లగొండ జిల్లా ఉద్యోగుల విభాగం జిల్లా నాయకులు ముద్దం నరసింహ గౌడ్, విహెచ్పిఎస్ మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు కసిరెడ్డి చైతన్య రెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి జిల్లా తిరుమలేష్, మండల మహిళా అధ్యక్షురాలు కావేరి, మండల నాయకులు పున్నం ఆంజనేయులు, బొంత దశరథ, రమేష్, కల్లెట్ల శంకర్, సిలువేరు సత్తయ్య, మారగోని రాములు, జంగయ్య, బిక్షమయ్య, శ్రీకాంతాచారి, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీలు బలపడితేనే ప్రజాస్వామ్యం నిలబడుతుంది!

**వర్గాల ఆధిపత్య పోరు కాదు%% గ్రామాభివృద్ధే లక్ష్యం కావాలి .**

**అనంతపూర్, జూలై 11(క్రైమ్ మిర్రర్):** "ప్రజల పాలన ప్రజల చేతుల్లో ఉండాలి" అన్న మహాత్మా గాంధీ ఆశయం 1993లో 73వ రాజ్యాంగ సవరణ ద్వారా కార్యరూపం దాల్చింది. ఈ మార్గదర్శక నిర్ణయంతో గ్రామ పంచాయతీలకు రాజ్యాంగ హోదా లభించింది. ఆ రోజు నుంచి "ప్రజలే పాలకులు" అన్న భావన భారత ప్రజాస్వామ్యంలో బలంగా నిలిచింది. గ్రామ అభివృద్ధికి గ్రామస్థులే నిర్ణయాలు తీసుకోవాలి ఇదే స్వరాజ్య సారం! కానీ నాలుగు దశాబ్దాల ప్రయాణం అనంతరం ఈ ప్రజాస్వామ్య వ్యవస్థ వాస్తవంగా చాలా మారింది పంచాయతీలు ప్రజాస్వామ్యానికి పునాది కానీ వర్గాల ఆధిపత్య పోరుకు వేదికలుగా మారుతున్నాయి

ఇవాళ పంచాయతీ ఎన్నికలు అభివృద్ధి దిశగా నడిపించే నాయకుల ఎంపికకు కాకుండా, "మా వాడే గెలవాలి" అనే స్వార్థం గా మారాయి అభ్యర్థి సామర్థ్యం కంటే అతని కుల ప్రాతినిధ్యమే ముఖ్యం ప్రజాసేవ కంటే వర్గ గర్వమే ప్రముఖంగా సమస్యల పరిష్కారాల కంటే ప్రత్యర్థులపై ఆధిపత్యమే లక్ష్యం అనే సంధాన సాగుతున్నాయి

**చట్టం ఉంది-కానీ చైతన్యం లేదు!**

**73వ రాజ్యాంగ సవరణ ప్రకారం:**

☐ ప్రతి 5 ఏళ్లకు పంచాయతీ ఎన్నికలు జరగాలి
☐ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలి
☐ గ్రామ సభల ఆధారంగా పాలన జరగాలి

**కానీ వాస్తవంగా ఏమవుతోంది?**

? చాలా రాష్ట్రాల్లో పంచాయతీ పదవుల గడువు ముగిసిన స్థానిక సంస్థల ఎన్నికలు జరగడం లేదు
☐ గ్రామ సభలు చాలా చోట్ల జరగడం లేదు
?నిధుల విడుదలలో రాజకీయ జోక్యం ఎక్కువైంది
?పథకాలు అందరికీ కాకుండా %-% వర్గ ప్రాధాన్యత ఉన్నవారికే చేరుతున్నాయి

**వాస్తవ గణాంకాలు**

దేశంలో 2.5 లక్షల పంచాయతీలు- 30 లక్షల మంది ప్రజాప్రతినిధులు ఉన్నారు 60% పైగా సర్పంచ్ పదవులు కుల ప్రాతిపదికన నిర్ణయించబడుతున్నట్లు అధ్యయనాలు చెపుతున్నాయి

తెలంగాణలో 12,769, ఆంధ్రప్రదేశ్‌లో 13,097 పంచాయతీలు కొన్ని జిల్లాల్లో 2 సంవత్సరాలుగా ఒక్క గ్రామ సభ కూడా జరగలేదు ఇది ప్రజాస్వామ్యం కాదు- వర్గ పాలకుల సామ్రాజ్యం ! అభివృద్ధి వికేంద్రీకరణ కాకుండా వర్గాలు, రాజకీయ పార్టీల ఆధిపత్యానికి పరిమితమవుతోంది

మౌలిక వసతులు సమానంగా అందరికి పంచబడటం లేదు

సామాజిక చీలికలు పెరిగిపోతున్నాయి

నిజాయితీ గల అభ్యర్థులు భయంతో పోటీకి దూరం అవుతున్నారు.

ఓ వర్గం గెలిస్తే మిగతా వర్గాల లేదా పార్టీల వారిపై కక్ష



సాధింపులు కొనసాగుతున్నాయి

**ఇప్పుడు మారాల్సింది ప్రజలు!**

ఓటు ఒక అధికారం కాదు %-% బాధ్యత.
ఓటు వేయడం అనేది గ్రామ భవిష్యత్తును నిర్ణయించే చర్య.
కులాన్ని చూసి కాకుండా %-% నాయకుడి నిజాయితీ చూడాలి
ప్రచార ర్యాలీలను కాదు పనితీరు గమనించాలి
కక్ష్యలతో కాదు విచక్షణతో ఓటు వేయాలి
ఒక్క ఓటుతో ఊరే మారుతుంది!
ఒక మంచి నాయకుడు గెలిస్తే%%
☐ గ్రామ సభలు చురుగ్గా జరుగుతాయి
☐ నిధుల వినియోగం పారదర్శకంగా ఉంటుంది
☐ ప్రభుత్వ పథకాలు అందరికీ సమానంగా చేరుతాయి
☐ శాంతి, సామరస్యం, అభివృద్ధి సమంగా పెరుగుతాయి

**మారాలి మన ఊరి రాజకీయం!**

☐ కులం కోసం కాదు %-% గ్రామాభివృద్ధి కోసం ఓటు వేయాలి
☐ కక్ష్యలతో కాదు %-% చైతన్యంతో ఓటు వేయాలి
☐ ప్రచారం కోసం కాదు %-% ప్రజాసేవ పట్ల తపన ఉన్న అభ్యర్థికి ఓటు వేయాలి

రాజకీయ నాయకుల ఆటలలో కీలుబొమ్మలుగా కాకుండా %-బాధ్యతాయుతమైన ఓటర్లుగా నిలవాలి

పంచాయతీలు బలపడితే%% గ్రామాలు ఎదుగుతాయి %-% ప్రజాస్వామ్యం నిలదొక్కుకుంటుంది!



గ్రామం బలంగా ఉంటేనే%% దేశం అభివృద్ధి లో ముందడుగు వేస్తుంది!

ఓటు కులానికి కాదు -అభివృద్ధికి వేయాలి .

వర్గ నాయకుడికి కాదు - నిజాయితీ గల నాయకుడికి ఎన్నుకోవాలి.

**జి. అజయ్ కుమార్ సామాజిక విశ్లేషకులు**

# గోదావరి ఉధృతి..అప్రమత్తంగా ఉండాలంటున్నా అధికారులు

**ఉధృతంగా ప్రవహిస్తున్న మేడిగడ్డ గోదావరి**

**చేపల వేటకు వెళ్లొద్దంటున్న అధికారులు**

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహదేవపూర్ మండల పరిధిలోని అంబట్‌పల్లి గ్రామంలో ఉన్న మేడిగడ్డ బరాజ్‌లో వరద ఉధృతి పెరుగుతోంది. కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఎగువన ఉన్న మహారాష్ట్రలోని ప్రాణహిత గోదావరి నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో శుక్రవారం 17 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం కలిగిన మేడిగడ్డ బరాజ్‌కు 1,96,550 క్యూసెక్యుల ప్రవాహం వస్తోంది. బరాజ్‌లోని మొత్తం 85 గేట్లు ఎత్తి అంతే మొత్తంలో నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. వరద తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని భారీ నీటి పారుదల శాఖ



అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# 3,700కి పైగా ఆధార్ సమస్యలకు పరిష్కారం.

**కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**



**భద్రాద్రి కొత్తగూడెం జులై 10 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన మూడు రోజుల మెగా ఆధార్ క్యాంపులు ప్రజల నుండి విశేష స్పందనను పొందాయి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒకప్రకటన లో తెలిపారు. మూడు రోజులపాటు జరిగిన ఈ మెగా క్యాంపు ద్వారా వేలాది మంది పౌరులు తమ ఆధార్ సంబంధిత సమస్యలను పరిష్కరించుకున్నారు అన్నారు. మూడు రోజులు పాటు నిర్వహించిన ఈ మెగా ఆధార్ క్యాంపు ద్వారా మొత్తం కొత్త నమోదులు -489, వయోవృద్ధుల సేవలు-45, వికలాంగుల నమోదు-12,-ట్రాన్సెండర్ నమోదు-1, బయోమెట్రిక్, ఇతర అప్డేట్లు-602, జనన తేదీ సవరణలు-5, ఆధార్ రద్దు కేసులు -2 సాధారణ ఎంక్వయిరీలు-సుమారు 50 మరియు మొత్తం-3,772 సమస్యలను పరిష్కరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మూడు రోజులపాటు నిర్వహించిన ఈ మెగా ఆధార్ క్యాంపుకు పదివేలకు పైగా ప్రజలు వచ్చారని ఆయన తెలిపారు. వారిలో సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వారికి, ధ్రువీకరణ పత్రాలు తీసుకొని మీసేవ కేంద్రాల ద్వారా ఆధార్ నవీకరణ చేసుకోవాలని సూచించారు. చాలా రోజులుగా పరిష్కారానికి నోచుకోని ఎన్నో ఆధార్ సమస్యలను ఈ ఆధార్ కేంద్రం ద్వారా పరిష్కరించబడ్డాయని అన్నారు. ఈ కార్యాక్రమం ద్వారా ప్రజలకు నేరుగా సేవలు అందించడం ద్వారా వారి సమస్యలు తక్షణమే పరిష్కరమయ్యాయి అన్నారు. మండలాల వారీగా నిర్వహించే మెగా ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకొని ఆధార సంబంధిత సమస్యలను పరిష్కరించుకోవాలని కలెక్టర్ ప్రజలను కోరారు. నీ మెగా ఆధార్ క్యాంపును విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన రాష్ట్ర యుఐడిఐ బృందం మరియు ఈ డిస్ట్రిక్ మేనేజర్ సైదేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది మరియు ఐటీ సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.

# బాధిత కుటుంబానికి అండగా సంతోష్ యాదవ్ చేయూత.

**నెలకు సరిపడా నిత్యవసర వస్తువులు, ఆర్థిక సహాయం అందజేత.**



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** వ ం డ ల ం లో ని అజిలాపురం గ్రామానికి చెందిన మెగావత్ లచ్చిరాం నాయక్, ఇటీవల అకాల మరణం చెందాడు. చనిపోయిన వ్యక్తి లచ్చిరాం 2006-2007 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థి కావడంతో, విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు, సామాజిక కార్యకర్త వల్లంల సంతోష్ యాదవ్, బాధిత కుటుంబానికి బాసటగా నిలిచారు. ఆయన శుక్రవారం అజిలాపురం గ్రామాన్ని చేరుకుని, లచ్చిరామ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మృతుడి కుటుంబ సభ్యులకు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, 50 కేజీల బియ్యంతో పాటు, 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సంతోష్ యాదవ్ చేసిన సహాయానికి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రామిడి వెంకట రమణారెడ్డి, అజిలాపురం పుల్లయ్య, మెగావత్ చందు నాయక్, చామకూర ముత్తు, వనపర్తి శంకర్, వల్లంల శ్రీశైలం, ముండ్ల వెంకటేష్, వడపల్లి గణేష్, ఇరగోని శ్రీను, కృష్ణ తదితరులు ఉన్నారు.



## పార్టీకి సంస్థాగత నిర్మాణమే బలమైన పునాది : కప్పాటి పాండురంగా రెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అదేశాల మేరకు మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ కెఎల్ఆర్ సూచన మేరకు శుక్రవారం రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ ఆద్వర్యంలో క్లస్టర్ కన్వీనర్ కాకీ ఈశ్వర్, మహేశ్వరం మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ యాదయ్య, రాష్ట్రఎస్సి సెల్ కన్వీనర్ నర్సింహ్మా, మండల పరివేక్షకులు రాజ్ నాయక్ సమక్షంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కృష్ణ అధ్యక్షుతన జరిగిన బాచుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీనీ అనుబంధ విభగాల కమిటీలను, కార్యకర్తల ఆమోదంతో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లడానికి సాధ్యమైనంత త్వరగా పార్టీ నూతన కమిటీల ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ నీళ్ళు, నిధులు నియామాకలు అంటూ తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక తెలంగాణ ప్రజలు ఇచ్చిన అధికారంతో చెప్పిన వాగ్దానాలకు విరుద్ధంగా ప్రాజెక్టుల నిర్మాణం చేయకుండా కమీషన్లకు కక్కుర్తి పడి నిర్మాణం చేసిన కాళేశ్వరం కుళేశ్వరంగా మారింది నీళ్ళను వృదా చేయడమే కాకుండా అప్పనంగా ఆంధ్ర ప్రాంతాని అప్పజెప్పేసింది, ఇక నిదులను అవినీతి, అక్రమాలతో దుర్వినియోగం చేసింది, నియమాకాలను చేయకుండా నిరుద్యోగులను వంచించి తెలంగాణ ప్రజలను దగా చేంసిందని అన్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా చేవులపల్లి కృష్ణ , ఎస్సీ సెల్ అధ్యక్షుడు గా కత్తుల శ్రీశైలం, మహిళ సెల్ అధ్యక్షురాలు కళ్యాణ్ కార్ లక్ష్మి భాయ్ , ఎస్టీ సెల్ అధ్యక్షుడు వలిగే కృష్ణ ,మైనార్టీ సెల్ అధ్యక్షుడు జంగీర్, బీసీ సెల్, కిసాన్ సెల్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ నుండి ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు మలగల విజయ్, కమిటీ సభ్యులు అనేగొని నవీన్ గౌడ్, కొంతం యుగంధర్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కత్తుల వెంకటేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పగడాల సుధాకర్, పార్టీ సీనియర్ నాయకులు మద్దెల శ్రీశైలం, ఇటమోని బాల మల్లేష్ యాదవ్, అనెగొని నాగేష్ గౌడ్, కత్తుల మల్లేష్, యాలాల రాఘవేందర్, కందుకూరి అంజయ్య, కందుకూరి మహేష్, పగడాల భాస్కర్, కత్తుల ధనుంజయ్, పేదిగాని మహేందర్, పిరికిరాల కుమార్, ఎర్ర రాములు, కటం దేవేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సేవా ఫౌండేషన్ అధ్యక్షులు నరేష్ కుమార్ జన్మదిన వేడుకలు

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్పల్లి సేవా ఫౌండేషన్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ ఆర్ నరేష్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం నాడు స్థానిక ఆసుపత్రి వద్ద ఉన్న పేదవారికి పిల్లలకు పండ్లు, బ్రెడ్ బిస్కెట్లు, ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఏదో రకంగా సేవలందిస్తూనే ఉంటారని ముఖ్యంగా కూలీలకు వలస వచ్చిన వాళ్లకు గుడిసెల్లో నివాసం ఉంటున్న పేద మధ్య తరగతి వారికి సాయం అందించడం నిజమైన సేవా అని ఆయన తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరు సేవాభావంతో అవసరం ఉన్నవారికి వారి సమస్యలను తీర్చి సమాజానికి మానవత్వాన్ని చాటాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వేనేంద్ర చారి, రవీందర్, గండిపేట్ ఖానాపూర్ కార్తీక్, పుప్పాలగూడ రావి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# సర్వేంద్రియానం.. నయనం ప్రధానం!

- కండ్లు బాగుంటేనే మనం ప్రపంచాన్ని చూడగలం
- కంటి వ్యాధులపై నిర్లక్ష్యం చేయకండి
- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి :** మన శరీరంలోని జ్ఞానేంద్రియాలు అన్నింటికంటే ప్రధానమైనవి కండ్లు అని కండ్లు బాగుంటేనే మనం ప్రపంచాన్ని చూడగలమని కంటికి వచ్చే సమస్యల పట్ల నిర్లక్ష్యం చేయకూడదని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు కల్వకుర్తి పట్టణంలోని సీకేఆర్ ఫంక్షన్ హాల్ లో ఐక్యత ఫౌండేషన్ శంకర నేత్రాలయ సంయుక్త ఆధ్వర్యంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం శుక్రవారంతో ముగిసింది. గత నాలుగు రోజులుగా 110 మంది కంటి శుక్లాల పేషెంట్లకు వైద్యులు విజయవంతంగా సర్జరీలు పూర్తి చేశారు. శిబిరం ప్రారంభం నుంచి ఇప్పటి వరకు శిబిరాన్ని సందర్శించిన 6వేల మందిలో 4500 మందికి పైగా నిరుపేదలకు విజయవంతంగా ఉచిత కంటి పరీక్షలు పూర్తి చేయగా 2800 మందికి పైగా ఉచిత కంటి అద్దాల పంపిణి చేసినట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. 170 మంది పేషెంట్లు కంటి శుక్లాల సర్జరీకి ఎంపికవ్వగా, శుక్రవారం వరకు 110 మంది పేషెంట్లకు ఆపరేషన్లు పూర్తి చేశారు. పరీక్షలు నిర్వహించిన వారిలో సర్జరీలు అవసరమైన వారికి సోమవారం వరకు సర్జరీలు చేస్తామని చెప్పారు. శిబిరాన్ని సందర్శించిన అనంతరం సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు ఉచిత కంటి వైద్య సేవలు అందించి, వారికి కంటి సమస్యలకు తగిన పరిష్కారం అందిందంతో పాటు కంటి సర్జరీలతో కంటి చూపును అందించాలనే మా ప్రయత్నంలో బాగంగా ఏర్పాటు చేసిన కల్వకుర్తి కంటి వైద్య శిబిరానికి వస్తున్న స్పందన సంతోషకరమని అన్నారు. శుక్రవారం కంటి పరీక్షలకు చివరిరోజు కావడంతో నియోజకవర్గ మరియు పరిసరప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున ఉచిత కంటి వైద్య శిబిరానికి హాజరయ్యారని చెప్పారు. ఈ ఒక్క రోజే 1200 మంది శిబిరానికి హాజరయ్యారని, 800 మందికి కంటి పరీక్షలు నిర్వహించామని, వీరిలో 550 మందికిపైగా ఉచితంగా కంటి అద్దాల పంపిణి చేశామని తెలిపారు. క్యాంప్ సేవలను ఉపయోగించుకున్న నియోజకవర్గ ప్రజలకు ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీరాములు, నరేందర్ గౌడ్, యూసుఫ్ బాబా, గణేష్, రఘు, యాదయ్య, శ్రీపతి, శేఖర్, రాఘవేందర్, శ్రీను, నాగిళ్ల శివ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో ను,పంచాయతీ సెక్రెటరీని వెంటనే సస్పెండ్ చేయాలి

**ఎమ్మార్పీఎస్ నాయకుల డిమాండ్**



**క్రైమ్ మిర్రర్ పెగడపల్లి:** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జెండా గద్దెను జులై 7న పంచాయతీ సెక్రెటరీ తో పాటు అగ్ర కులాలకు చెందిన వ్యక్తులు జండగద్దెని కూలగొట్టడం జరిగింది. శుక్రవారం రోజున మండల అధ్యక్షులు అంజయ్యమాదిగ, ప్రధాన కార్యదర్శి కొత్తూరు బాబు మాదిగ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు దుమల గంగారాం మాదిగ జండగద్దెను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని బస్టాండ్ సమీపంలో గల బస్టాండ్ వెనక గల ఖాళీ స్థలంలో స్థానిక మండల అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ జెండా గద్దె నిర్మాణం చేపట్టడం జరిగిందని, గద్దె నిర్మాణం చేపట్టిన తర్వాత పంచాయతీ సెక్రెటరీ తో పాటు మరి కొంతమంది అగ్రకులానికి చెందినవారు వివక్షతో కూల్చిచేయడం జరిగిందని మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఈ సమాజంలో సామాజిక ఉద్యమాలకి సబ్బండ వర్గాలకు ప్రభుత్వాలచే సంక్షేమ ఫలాలు అందించిన గొప్ప ఉద్యమం ఎమ్మార్పీఎస్ ఉద్యమం. కానీ మా సోదర వర్గమైన మాల సోదరుడు పంచాయతీ సెక్రెటరీ కుట్రపూరితంగా స్పెషల్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న ఎంపిడిఓ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, కానీ వారు ఎమ్మార్పీఎస్ గద్దె నిర్మాణం చేస్తున్న వారికి, మండల అధ్యక్షులుకి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఎమ్మార్పీఎస్ జెండా గద్దెను అక్రమంగా కూల్చి చేయడం జరిగిందని, కొంతమంది అగ్రకులాలకు సంబంధించిన వ్యక్తులు ఉన్నట్టుగా పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదేరోజు మండల సందర్శనలో భాగంగా ఎస్సీ ఎస్టీ మైనార్టీ దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మండల పర్యటనలో ఉండగా ఎమ్మార్పీస్ కు సంబంధించిన మండల అధ్యక్షులతో పాటు ఎమ్మార్పీఎస్ నాయకులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా పంచాయతీ జిల్లా ఆఫీసర్ డిపిఓ కి ఫోన్ చేసి జండా గద్దెను కొలగొట్టిన వారిపై చట్టపరంగా వెంటనే చర్యలు చేపట్టాలని చెప్పడం జరిగింది. అదే సమయంలో పోలీస్ స్టేషన్లో పిటిషన్ కూడా ఇవ్వడం జరిగింది. ఇప్పటివరకు పంచాయతీ ఉన్నతాధికారులు, ఎస్ఐ వారి మీద ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం చాలా బాధాకరం. వెనువెంటనే డిపిఓ, ఎంపీడీవో, ఎంపీఓ పైన విచారణ చేపట్టి జెండాగద్దె కూలగొట్టిన పంచాయతీ సెక్రెటరీని వెంటనే సస్పెండ్ చేయాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్చేస్తుంది. ఎంపీడిఓ మండల అధికారులకు ఆదేశాలు జారీ చేసి ఎక్కడైతే జెండా గద్దె కూల్చివేయబడ్డదో అక్కడే మా జెండా గద్దె నిర్మించి మాకు ఇవ్వాలని కోరుతున్నాం. ఎస్ఐ జెండా గద్దె కూల్చిన వారందరిపై కేసులు నమోదు చేసి న్యాయం చేయాలని కోరుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యంలో పాల్గొన్నవారు మండల ఉపాధ్యక్షులు రాచర్ల భూమన్న మాదిగ, రాచర్ల సురేష్ మాదిగ, ఇరుగురాల భూమేశ్వర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు శనగరపు దేవయ్య మాదిగ, మండల సీనియర్ నాయకులు ఆరెల్లి స్వామి, గ్రామ కమిటీ అధ్యక్షులు బొమ్మేన వినోద్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# కాటేస్తున్న కాలుష్య జలాలు

**గండిపేట్: (క్రైమ్ మిర్రర్):** బాబుల్ రెడ్డినగర్ నుంచి మార్కండేయనగర్ కు వచ్చే మంచినీటి పైప్ లైన్ లో మురుగు నీరు చేరుతుందని, ఫలితంగా వర్షాలు వదిలిన సమయంలో దుర్వాసనలతో కూడిన కలుషిత పూరిత నీళ్లు వస్తున్నాయని స్థానికులు తెలిపారు. ఈ విషయమై లైన్మెను వివరించినా సమస్య ఎక్కడుందో గుర్తించలేని స్థితిలోఉన్నారని, అదేమని ప్రశ్నిస్తే మీ ఇంటి నల్లా కనెక్షన్ వద్దనే కలుషితం జరుగుతుందంటున్నారని పలువరు వాపోయారు దాంతో రెండు, మూడు వేల రూపాయలు వెచ్చించి. రోడ్డు తవ్వించి చూసిన ఫలితం లేకుండా పోయిందని వారు చెప్పారు. శ్రీపోచమ్మ దేవాలయం వద్ద నుంచి మొదలుకుని శిరందాస్ లక్ష్మమ్మ ఇంటి మీదుగా కోట మణెమ్మ ఇంటి వరకు అలాగే కుకూడల వెంకటమ్మ ఇంటి నుంచి పున్న కృష్ణవేణి ఇంటి లైన్లో వాటర్ బోర్డు సరఫరా చేసే నీరు పూర్తి కలుషిత నీరు సరఫరా అవుతున్నాయని మహిళలు పేర్కొన్నారు.

**చిన్నారులకు రోగాలు... డీలా పడుతున్న పెద్దలు**

మంచి నిట్టి పైపులైన్ లో సరఫరా అవుతున్న కలుషిత నీటిని చాలా మంది గుర్తించక అలానే సేవిస్తున్నారు. ఫలితంగా చిన్నారులకు వాంతులు, విరోచనల్ల వంటి రోగాలు సోకుతుండగా, పెద్దలు నిరసపడుతూ





ఆసుపత్రుల దారి పట్టాల్సిన దుస్థితి ఏర్పడింది. నీటిలో దుర్వాసనలు గుర్తిస్తున్న కొందరు ప్రైవేట్ ఫిల్టర్ వాటర్ కొనుగోలు చేసి త్రాగేందుకు వాడుకుంటున్నాయని చెబుతున్నారు. ప్రభుత్వం పేద ప్రజలకు ఉచితంగా మంచినీటిని పంపిణీ చేస్తున్న వాటర్ బోర్డు సిబ్బంది కలుషిత జాలాల సరఫరాలను అరికట్టలేకపోతున్నారు.

ఫలితంగా డబ్బులు వెచ్చించి నీళ్లు కొనుక్కుని సేవించాల్సిన పరిస్థితి స్థానికులు ఎదుర్కొంటున్నామంటున్నారు. ఇప్పటికైన సంబంధిత వాటర్ బోర్డు అధికారులు స్పందించి మురుగునీటితో కలసి సరఫరా అవుతున్న మంచినీటి కలుషితాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

### రూ.3 వేలు పెట్టి బాగు చేయించినా ఫలితం లేదు కోటమణెమ్మ

మా ఇంట్లోని నల్లా ద్వారా కలుషిత జలాలు వస్తున్నాయని, వాటర్ బోర్డు సిబ్బందికి తెలుపగా వారు మీ ఇంటి వద్దనే కనెక్షన్ సమస్య ఉందన్నారని కోట మణెమ్మ అనే మహిళ తెలిపారు. దాంతో చేసేది లేక రూ.3 వేలు వెచ్చించి రోడ్డు తవ్వించి నల్లా కనెక్షన్ పరీక్షించిన ఫలితం లేకుండా పోయిందని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.

### పది రోజులుగా ఇదే దుస్థితి: కె. వెంకటమ్మ

మార్కండేయనగర్ లో పది రోజులుగా కలుషిత జలాలు సరఫరా అవుతున్నాయని స్థానికురాలు కె. వెంకటమ్మ తెలిపారు. నీళ్లు వస్తున్నాయంటేనే ముక్కు మూసుకుని అంతా దూర్వాసనలు భరించాల్సి వస్తుందని ఆమె చెప్పారు. చేసేది లేక అవే నీళ్లను వేడి చేసి చల్లార్చి తాగుతున్నామని ఆమె వాపోయింది.

### సంప్ లో నీళ్లు నలుపుగా మారుతున్నాయి శిరందాసు లక్ష్మమ్మ

మేము మొదటి అంతస్తులో ఉంటుండడంతో కింద ఉన్న సంప్లోకి నల్లా కనెక్షన్ పెట్టామని శిరందాసు లక్ష్మమ్మ అనే మహిళ తెలిపింది. నల్లా వచ్చి పోయాక మోటర్ ద్వారా పైన ఉన్న ట్యాంకులోకి నీటి ఎక్కించి వాడుకుంటున్నామని, మంచి నీరు వాసనలు రావడంతో సంపన్ను పరిశీలించగా అందులోని నీళ్లు రంగుతో కూడి కనిపించాయని ఆమె తెలిపారు.

# గంజాయి నిర్మూలనకు అధికారులు కృషి చేయాలి

భువనగిరి: విద్యార్థులు, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకొని సంబంధిత అధికారులు గంజాయి నిర్మూలనకు కృషి చేయాలని కలెక్టర్ ఎం.హనుమంతరావు ఆదేశించారు. శుక్రవారం గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల నిర్మూలనకు అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై డీసీపీ అక్షాంశ్ యాదవ్‌తో కలిసి కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నిర్మూలనకు సంబంధిత శాఖల అధికారులు నిబద్ధతతో పనిచేస్తూ గంజాయిపై ఉక్కుపాదం మోపాలన్నారు. పోలీసు, ఎక్సైజ్, ఔషధ తనిఖీ, విద్య, వైద్యశాఖలు, అటవీ శాఖ, రవాణాశాఖ అధికారులు సమన్వయంతో గంజాయి నిర్మూలనకు పటిష్ఠమైన పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించే సందేశాత్మక వీడియోలను రూపొందించి స్కూల్స్, కళాశాలల్లో ప్రదర్శించాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి సాగు జరుగుతుందో గుర్తించాలని, సరిహద్దు రాష్ట్రాలనుంచి జిల్లాకు రవాణా జరగకుండా అన్ని చెక్‌పోస్టులపై నిఘా పెంచాలన్నారు. డీసీపీ అక్షాంశ్ యాదవ్ మాట్లాడుతూ డ్రగ్స్ కట్టడి, నిర్మూలనలో పోలీసులది కీలక పాత్ర అని, చెక్ పోస్టుల వద్ద నిఘా ఉండాలన్నారు. డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలన్నారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ లక్ష్మీనారాయణ, ఆర్డీవోలు కృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, అటవీ శాఖ అధికారి పద్మజారాణి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ విష్ణుమూర్తి, జిల్లా సంక్షేమాధికారి నర్సింహారావు, జిల్లా విద్యాధికారి కే. సత్యనారాయణ, డీపీవో సునంద తదితరులు పాల్గొన్నారు. తుర్కపల్లి: ఇందిరమ్మ ఇళ్లను త్వరగా నిర్మించుకోవాలని కలెక్టర్ హనుమంతరావు కోరారు. మండలంలోని కోనాపూర్‌లో పైలెట్ ప్రాజెక్టుగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్లను శుక్రవారం సాయంత్రం పరిశీలించి మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు దశలవారీగా ఖాతాలో డబ్బులు జమ అవుతాయన్నారు. ఇసుక అవసరమైన వారు రాజాపేట మండలంలోని బేగంపేట వాగునుంచి తెచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి సందీపరెడ్డి, నాయకులు భాస్కర్‌రెడ్డి, మధు పాల్గొన్నారు.

# అన్నదమ్ముల నేరచరిత్ర ఒంటరి మహిళలే టార్గెట్‌గా దోపిడీలు




**క్రైమ్ మిర్రర్, నల్గొండ:** ఒంటరిగా వెళ్తున్న మహిళలే టార్గెట్‌గా దోపిడీలకు పాల్పడుతున్న ఇద్దరు అన్నదమ్ములను నల్గొండ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు.. వీరి వద్ద నుంచి రూ.19లక్షలు విలువచేసే 8 బంగారు పుస్తెల తాళ్లు, రెండు సెల్‌ఫోన్లు, చోరీలకు ఉపయోగించిన నాలుగు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. త్రిపురారం మండలం నీలాయిగూడానికి చెందిన రావిరాల పవన్, రావిరాల రాజు ఇద్దరు సొంత అన్నదమ్ములు. చెడు వ్యవసనాలకు అలవాటు పడి దొంగతనాలు చేస్తున్నట్లు చేస్తున్నారని, ఈనెల 4న చందూరు మండలం గొల్లగూడెంలో నడుచుకుంటూవెళ్తున్న బుచ్చమ్మ మెడలో నుంచి మూడు తులాల బంగారు గొలుసు లాక్కెళ్లారు. బుచ్చమ్మ ఫిర్యాదు మేరకు చండూరు పోలీసులు కేసు నమోదు చేశారు. నాలుగు టీములుగా ఏర్పడి కేసును త్వరితగతిన ఛేదించారు. కేసును త్వరగా ఛేదించిన పోలీసులను నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల విషయంలో రాజీపడేది లేదన్నారు. నేర ప్రవృత్తిని కలిగి ఉంటే సమాజంలో విలువ ఉండదన్నారు. సన్మార్గంలో నడిచి సమాజంలో ఆదర్శంగా ఉండాలని సూచించారు. చెడు వ్యవసనాలతో బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. తల్లిదండ్రులను, భార్య పిల్లలు వారి భవితవ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నేరాలకు దూరంగా ఉండాలని సూచించారు. దొంగతనాలకు, గంజాయి, ఇతర మాదకక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ డీఎస్పీ కె.శివరాంరెడ్డి, చందూరు సీఐ ఆదిరెడ్డి, చందూరు ఎస్ఐ వెంకన్న, కనగల్ ఎస్ఐ విష్ణుమూర్తి, ఉపేంద్రచారి, శ్రీకాంత్, కార్తీక్, హరుణ్, సగేష్, అనిల్, ఖలీల్, రమేష్, నరేందర్ పాల్గొన్నారు.